19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 04 మే 2025 పేజీలు : 8

## నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ కాలేజ్లో రెండు నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి పరీక్ష కేంద్రంలో 480, రెండవ పరీక్ష కేంద్రంలో 278, మొత్తం 758 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రంలో 49 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఎమ్మార్వో రమేష్, జేఎన్టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఎస్ఐ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కొరకు పటిష్ట బందోబస్తు

◆ కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**చురకలు విలేఖరి,కరీంనగర్, మే 03 :** 04 వ తేదీ ఆదివారంనాడు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న నీట్ (UG) పరీక్ష కొరకు పటిష్ట బందోబస్తుతో పాటు ట్రాఫిక్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (NEET (UG)) 04-05-2025న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ , కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఈ పరీక్ష క్రింద తెలిపిన 07 కేంద్రాలను నిర్వహించ బడుతుందని తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఫర్ ఉమెన్, ఉజ్వల పార్క్, కరీంనగర్. గవర్నమెంట్ ఎస్సార్ఆర్ డిగ్రీ & పీజీ కళాశాల, కరీంనగర్.



గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్ గ్రామం.పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్., తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ (బాలురు-1), విబిటిఎస్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్, బొమ్మకల్, కరీంనగర్.టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, శాంతి నగర్.ఈ 07 పరీక్ష కేంద్రాలలో మొత్తం 2,975 మంది విద్యార్థులు హాజరుకాను న్నారన్నారు.పరీక్షను సజావుగా నిర్వ హించడానికి కరీంనగర్ కమిషనరేట్ నుండి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయబడ్డాయని పోలీసు కమీషనర్ తెలిపారు. దాదాపు 150 మంది పోలీసు అధికారులను ఈ బందోబస్తు కొరకు కేటాయించా మన్నారు.ఏసీపీ మాధవి ని ఈ పరీక్షకు నోడల్ అధికారిగా నియమించామ న్నారు. ఫ్రిస్కింగ్ బృందాలు, పెట్రోలింగ్ , ప్రశ్నపత్రాలకు సాయుధ ఎస్కార్ట్, రిసెప్షన్ సెంటర్ వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణ మొదలగు బందోబస్తు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేశామని పోలీస్ కమీషనర్ తెలిపారు. విద్యార్థు లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు శాఖ తరుపున అవసరమైన అన్ని పటిష్ట చర్యలు చేపట్టామని పోలీసు కమీషనర్ తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కూమర్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ గెస్ట్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం అమలులో భాగంగా ధర్మపురి నియోజకవర్గం నుండి బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.గత ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన ధరణి కారణంగా ఎంతో మంది రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడంజరిగిందని,ఆ సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంలో భూ భారతి చట్టం అమలు చేయడం జరిగిందని, ఒక కొత్త చట్టాన్ని అమలు చేస్తున్న ప్పుడు కొన్ని ఇబ్బందులు, పొరపాట్లు జరగడం సహజమని వాటన్నింటిని సరిదిద్దుకుంటూ ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరఫున అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆ చట్టాన్ని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం జరిగిందన్నారు. ఇటీవల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్‌మీట్‌లో ధర్మపురి నియోజకవర్గం లోని స్థంభంపెల్లిలో మంజూరైన అగ్రికల్చర్ కాలేజీని వేరే నియోజక వర్గానికి తరలిస్తున్నారని అసత్యపు ప్రచారాలు చేయడం జరిగిందని, వాటిని తీవ్రం గా ఖండిస్తున్నామని, జివో ప్రకారం స్థంభంపెల్లికి మంజూరైన అగ్రికల్చర్ కాలేజీని వేరే నియోజకవర్గానికి తరలిస్తే తాను దేనికైనా సిద్ధమని,సిద్దిపేటకు మంజూరు అయిన అగ్రికల్చర్ కాలేజీని ఇక్కడ మంజూరై విధంగా ప్రజలను తప్పు దోవ పట్టించడం జరిగిందని, ప్రజలను మభ్య పెట్టే పనులు మానుకోవాలని తెలిపారు.

## 'హే రామ్'.... ఇదేం పనయ్యా...!

◆కాలం మారిన మారని సారు తీరు

◆విఆర్ఏను తన సొంత పనులకు ఉపయోగిస్తున్న తహసీల్దార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** అప్పుడెప్పుడో 50 ఏళ్ల క్రితం తహసీల్దార్లను గ్రామాల్లో దొర అని పిలిచేవారు, కాలం మారినప్పటికీ ఇప్పటికి జిల్లాలో కొందరు తహసీల్దార్లు ఇంకా తమ దొరతనం పొగొట్టుకోవడం లేదని కార్యాలయానికి వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచే సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత లేకుండా సేవలు అందిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులను వెట్టి చాకిరి నుంచి విముక్తి లభించిందని, ఇక ఆత్మ గౌరవంతో ఉద్యోగం చేసుకునే అవకాశం వచ్చిందని, వారికి వేతనం పెంపుతో పాటు విఆర్ఎ వ్యవస్థను రద్దు చేసి వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు ప్రభుత్వాలు ప్రకటిస్తున్నప్పటికీ అందుకు భిన్నంగా జిల్లాలో విఆర్ఎల వెట్టి చాకిరి కొనసాగుతుంది. ప్రభుత్వం విఆర్ఎలకు ఉద్యోగ భద్రత కోసం 58 ఏళ్ల లోపు వయస్సు ఉన్న విఆర్ఎలకు సూపర్ న్యూమరీ పోస్టుల కింద జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు కల్పించగా, 58 ఏళ్లు పైబడిన విఆర్ఎలను విఆర్ఎలుగానే కొనసాగిస్తుంది. అయితే జిల్లా కేంద్రమైన జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె గ్రామానికి చెందిన 58 ఏళ్లు పైబడిన విఆర్ఎ ఇంకా విఆర్ఎగా కొనసాగుతుండగా అతనిని వయోభారంతో అతని వారసులు విఆర్ఎ పనుల్లో కొనసాగుతున్నట్లు తెల్సింది. అయితే తహసీల్దార్ కు చెందిన వ్యక్తిగత కారును శుభ్రపర్చడానికి అతని సేవలు తీసుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. విఆర్ఎ వారసులను కార్యాలయాల్లో ఇతర పనుల్లో ఉపయోగించుకోవాల్సింది పోయి, తహసీల్దార్ తన వ్యక్తిగత కారును మరి బహిరంగంగా ఆర్డీవో కార్యాలయ ఆవరణలో నిత్యం సారు తన కారును విఆర్ఎతో శుభ్రం చేయించుకోవడం ఉన్నతాధికారులు కూడా ఈ వ్యవహారంపై నోరు మెదపకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. కాలం మారినప్పటికీ తహసీల్దార్ మాత్రం పాతకాలం మాదిరిగానే దొరతనానికి నిలువెత్తు సాక్ష్యంగా మారారని పలువురు పేర్కొంటున్నారు. విఆర్ఎకు విధులు ఏమున్నాయో .. అవి నేర్పిస్తే బాగుండేదని,కాని ఏకంగా తన సొంత పనులకు విఆర్ఎను ఉపయోగించడం విమర్శలకు తావిస్తోంది.



## పక్కా ప్రణాళిక, లక్ష్యంతో విద్యార్థులు ఉన్నతస్థానాలకు ఎదగాలి



◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◆పదిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 03 :** విద్యార్థులు పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యా ర్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలో అభినం దించారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ 580, విగ్నారెడ్డి 573, వైష్ణవి 553, అలేఖ్య 551మార్కులు సాధించారు .అలాగే సిరిసిల్ల పట్టణం లోని నెహ్రూ నగర్ జిల్లా

2లో

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 3 :** బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 6 నుండి 8వ తరగతి వరకు ప్రవేశాలు పొందడానికి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ ఓ ప్రకటనలో తెలిపారు.6 నుండి 8వ తరగతుల వరకు ప్రవేశాల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని, విద్యార్థులు తమ ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తుల స్వీకరిస్తున్నామన్నారు. మరిన్ని వివరాలకు 9652089553, 8347990831, 8008299004 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## జిల్లా కార్యవర్గం రద్దు

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 3 :** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని రద్దు చేసినట్లు ఆ సంఘం కేంద్ర అధ్యక్షుడు లునావత్ దాస్య,ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్ లు శనివారం ప్రకటించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర సంఘ మూడు సమావేశాలకు హాజరు కానందుకు, సంఘ నియమావళి 55 (4 ) ప్రకారం జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని వ్యవహరిస్తున్న సంఘ వ్యతిరేక కార్యక్రమాలు దృష్ట్యా గత కార్యవర్గంను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. నూతనంగా సంఘ కార్యాలయంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా కే.అరుణ, ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి నారాయణ,తదితర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల పర్యవేక్షకులు కేంద్ర శాఖ రాష్ట్ర అధ్యక్షుడు లునావత్ దాస్య, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్ లు తెలిపారు.

## ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 3 :** భారతీయ జనతా పార్టీ మెట్ పల్లి మండల అధ్యక్షులు కొమ్ముల రాజు పాల్ రెడ్డి ఆధ్వర్యంలో మెట్పల్లి మండల వెల్లుల్ల గ్రామంలో శనివారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి గ్రామ కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఇటీవలే కేంద్ర క్యాబినెట్ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణను కూడా ఆమోదం తెలపడనీ హర్షం వ్యక్తం చేశారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు లబ్ధి చేకూర్చే విధంగా భారత ప్రభుత్వం చేయబోయే కులగనన సర్వే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని శంకర్ గౌడ్, జంగేటి శ్రీధర్,ఎలేటి శ్రీనివాస్, కాస సురేష్ ,ఆకుల శ్రీనివాస్, చింతకుంట దేవేందర్, చిలువేరు మల్లేష్, గాజవేని మహేష్, కొట్టాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ రామచంద్రంకు ఆత్మీయ వీడ్కోలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 34 ఏళ్లుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రంను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందన్నారు. సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వేణు పాల్గొన్నారు.

# సమద్ కుటుంబాన్ని పరామర్శించిన " ఆది "

### -రేడియం లైన్ వేయించాలని ఆర్అండ్ బి ఎఇ ని ఆదేశించిన " ఆది "



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట మే 03 :** ఎల్లారెడ్డి పేట మండలం రాగట్లపల్లి గ్రామం నుండి వెంకటా పూర్ ఓమోఃజయ ఆశ్రమం వరకు సిరిసిల్ల కామారెడ్డి ప్రదాన రహదారిపై తరచుగా ప్రమాధాలు జరుగుతూ పలువురు మరణిస్తున్నందునపలు వురిని అప్రమత్తం చేయడానికి ప్రమాదాలు నియంత్రించడానాకి రాత్రి వేళలో కనిపించే విధంగా రేడియం లైన్లు వారం రోజుల్లో వేయించాలని సిరిసిల్ల ఆర్ అండ్ బి ఎఇ ని ప్రభుత్వ విఫ్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన ఎఎంసి చైర్మన్ షేక్ సాబేరా భేగం, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి సోదరుడు సమద్ కుమారుడు షేక్ ఆవేజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు,ఈ సందర్భంగా సమద్ వారి కుటుంబాన్ని ఆది శ్రీనివాస్ శనివారం రాత్రి పరమర్శించారు,ఈ సందర్భంగా గౌస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నర్సయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డు ప్రమాదాలు నివారించాలని కోరగా వెంటనే స్పందించి ఆర్అండ్ బి ఆదికారులను నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎఎంసివైస్ ప్రసిడెంట్ రాంరెడ్డి డైరెక్టర్ లు, మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

### -వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్




**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 3 :** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఆవుదుర్తి మమత హత్య కేసులో నిందితుడైన భర్త మహేందర్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు.శనివారం కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుడైన మహేందర్ కు మృతురాలు మమత కు దాదాపు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వారికి ఇప్పటి వరకు సంతానం కలుగలేదని, సంతానం, కుటుంబ ఆర్థిక విషయంలో గత కొన్ని రోజుల నుండి మృతురాలికి, నింది తునికి గొడవలు జరుగుతున్నాయని, సంతానం కలుగనందున నిందితుడైన మహేందర్ మద్యం త్రాగుడుకు బానిసై, అప్పులు అయ్యాయని, ప్రతి రోజు త్రాగి వచ్చి మృతురాలిని పెళ్లి సమయం లో కట్నం తక్కువ ఇచ్చారని వేధించే వాడనిం తెలిపారు.నిందితుడైన మహేందర్ తో పాటు కుటుంబ సభ్యులు తల్లి ఆవుదుర్తి వజ్రవ్వ, తండ్రి ఆవుదుర్తి లక్ష్మణ్, తమ్ముళ్లు ఆవుదుర్తి అనిల్ ఆవుదుర్తి వెంకటేష్ లు మృతు రాలితో పెళ్లి సమయంలో కట్నం తక్కువ తెచ్చావని, పిల్లలు కూడ కనలేదని వేధించేవారన్నారు. నిందితుడు ఏ పని చేయక పోవడం వలన ఆర్థిక భారం ఎక్కువ కావడంతో మృతురాలు కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ షాపింగ్ మాల్ లో ఉద్యోగం చేసేదని, ఆ డబ్బులను కూడా నింది తుడే తీసుకునేవాడని,ఈ విషయంలో గత 20 రోజుల క్రితం మల్లాపూర్ గ్రామం, గంగాధర మండలంలో పంచాయతీ కూడా జరుగగా,ఆ పంచాయతీలో మృతురాలిని బాగా చూసుకుంటానని చెప్పి నిందితుడు కరీంనగర్ లోని తన కిరాయి ఇంటికి తీసుకొని వెళ్లాడని తెలిపారు.నిందితు డైన మహేందర్ తన అప్పులు తీర్చేం దుకు మృతురాలి మేడలో గల బంగారు పుస్తెల తాడును ఇవ్వమని అడుగగా, మృతురాలు పుస్తెల త్రాడు తన తల్లి పెట్టారని, ఇవ్వనని తెలుపడం, నిందితుడైన మహేందర్ మృతురాలిని చంపితేనే పుస్తెల తాడు తీసుకోవచ్చని పథకం వేసి, మృతురాలిని తేదీ 26-04-2025 రోజున వేములవాడ, నల్లగొండ దైవ దర్శనాలకు వెళ దామని నమ్మించి దైవ దర్శనాల అనంతరం కొడిమ్యాలలోని తన ఇంటికి తీసుకొని వచ్చి, మృతురాలిని నైలాన్ తాడుతో మెడ చుట్టూ బిగించి, చంపి, మృతురాలు ఆత్మహత్య చేసుకున్నట్టు సృష్టించేందుకు నైలాన్ త్రాడును ఇంటి స్లాబ్ కు గల ఇనుప హుక్ కు కట్టి, మృతురాలి మెడలోని పుస్తెల త్రాడు తీసుకొని వెళ్లి, ముత్తుట్ ఫైనాన్స్ గంగాధర నందు గోల్డ్ లోన్ తీసుకొని, ఆ డబ్బులతో తన అప్పులు తీర్చాడు. నిందితుడైన మహేందర్ పోలీస్ కేసు అయిన విషయం తెలిసి పారిపోదామని తన మోటార్ సైకిల్ పై పారిపోతుం డగా, చెప్యాల ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు పట్టుకొని విచారించి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళిక, లక్ష్యంతో విద్యార్థులు ఉన్నతస్థానాలకు ఎదగాలి



**మొదటి పేజీ తరువాయి...**పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు సాయిహర్షిత్ 573, భానుతేజ 562, నవజీత్ 561, సుశృత 558, కావ్య 545, మైత్రి 531, భవ్య 535 మార్కులు సాధించారు.వారందరూ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఐఐటీ లక్ష్యంగా కష్టపడి చదువుతూ తల్లి దండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు.ఈకార్యక్రమంలో ఆయా విద్యాలయాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విదేశాలకు పంపిస్తానని మోసం చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** విదేశాలకు పంపిస్తానని మోసం చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల పట్టణ ఇన్స్ పెక్టర్ ఎస్.వేణుగోపాల్ తెలిపారు.శనివారం జగిత్యాల పట్టణ కేంద్రంలో గల జమ్మిగద్దె ప్రాంతంలో గల లక్ష్మి ట్రావెల్స్ నిర్వహిస్తున్న ఒక వ్యక్తి ఎలాంటి ప్రభుత్వం అనుమతి, లైసెన్స్ లేకుండా అమాయక ప్రజలను విదేశాలకు పంపిస్తానని నమ్మబలికి వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు జగిత్యాల ఇన్స్పెక్టర్ ఎస్.వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఎస్ఐ గీత వారి సిబ్బందితో వెళ్లి అట్టి ట్రావెల్స్ లో తనిఖీ చేశారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడని, ఒక ఆఫీస్ అద్దెకు తీసుకొని రిసెప్షన్ ఏర్పాటు చేసుకొని ఒక వ్యక్తి ద్వారా అమాయక ప్రజలకు ఫోన్ చేస్తూ అధిక జీతంతో ఉద్యోగాలు ఉన్నాయని విదేశాలకు పంపిస్తానని నమ్మబలుకుతూ వారిని మోసం చేస్తున్నాడని విచారణలో తెలిసిందన్నారు. నిందితుడు దండుగుల నవీన్ సారంగాపూర్ మండలం రంగపేట్ గ్రామానికి చెందిన వ్యక్తి కాగా ప్రస్తుతం జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణవాడలో ఉంటుంన్నాడని, సుమోటోగా కేసును స్వీకరించి అతనిపైన పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

# సంప్రదాయ రీతిలో శ్రీ లక్ష్మీ నరసింహ నవరాత్రులు ప్రారంభం





**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రస్థ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శని వారం నరసింహ నవరాత్రి ఉత్సవ వేడుకలు సంప్రదాయ రీతిలో ప్రారంభమైనాయి. నరసింహ నవరాత్రి విశేష పూజలతో అకాల మృత్యు భయం ఉండదని, దుష్టగ్రహ బాధలు,పైశాచిక చేతబడులు, ప్రయోగాలను, తిప్పికొట్టే శక్తి నరసింహ మంత్రానికి కలదని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శ్రీ యోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నరసింహ స్వాములు వెలసిన దేవస్థానంలో, నరసింహ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు సంప్రదాయపద్ధతిలో ఏటా నిర్వహిస్తున్న క్రమంలో శని వారం ప్రారంభ దినాన ఉదయాత్ పూర్వ సమయాన మంగళ వాయిద్యాలతో, వేద మంత్రాలతో, పవిత్ర జలాలను తెచ్చి, ఆలయ అర్చకులు, ఆలయాలను, ఉత్సవ మూర్తులను, సంప్రోక్షణ గావించారు. అనంతరం మూలవిరాట్‌లను అభిషేకించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఏసి,ఈఓ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జక్కు రవీందర్ నేతృత్వంలోని కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో ఆస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకుడు నంబి శ్రీనివాసాచార్య, రమణాచారి, నరసింహ మూర్తి, కిరణ్, వంశీ ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వస్తి, గణపతి పూజ, పుణ్యాహ వాచనం, రుత్విక్ వరణం, సంకల్పం, నాంది, విశ్వక్సేన ఆరాధన, అఖండ దీపారాధన, ప్రధాన కలశ స్థాపన, విశేష ఆరాధన, అభిషేకాదులు, నివేదన, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సహస్ర కలశ స్థాపన, స్థాపిత దేవతా పూజలు, నవగ్రహ, యోగిని, వాస్తు, క్షేత్రపాలక స్థాపనలు, అగ్ని ప్రతిష్ట, అర్చన, అవధారయాధి ఆరాధన కార్యక్రమాలను, విధి విధాన వేదోక్త సంప్రదాయ రీతిలో నిర్వహిం చారు. ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అనుదినం నిర్వహించే ప్రత్యేక పూజలలో, భాగస్వాములు అయ్యేందుకు, నిర్ణీత రుసుములు, ఆన్లైన్ ద్వారా, చెల్లించిన భక్తుల గోత్ర నామ యుక్త పూజలను నిర్వహించారు. ప్రసాదాదులను చిరునామాలకు పంపే ఏర్పాట్లు చేయనున్నట్లు ఈఓ శ్రీనివాస్ వివరించారు.



### గోదవరి రత్నలమడుగు వద్ద

# ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

**-విగ్రహాల ఉరేగింపు,**
**-ప్రారభమైన శాంతి యజ్ఞం,**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్మూర్ కోర్టు పిపి**

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం మే (3) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని గోదవరి నది తిరం లోని రత్నాలమడుగు పుష్కర ఘాట్ లో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారం తో ఎర్పాటు చేసిన శివలయం అలయం లో గణపతి, అన్నపూర్ణ దేవి,నాంగేంద్రుడు,సుర్యభగవనుడు,నంది, శివలింగం తో పాటు గరుడప్రతిష్ఠపన లు విగ్రహలను శనివారం ఉదయం ఖానాపూర్ యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సంహ ముర్తి చార్యులు, అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు ల అధ్వర్యంలో ఉరేగింపు నిర్వహించారు. అనతరం అలయ ప్రాంగణంలో లోకకల్యాణం కోసం శాంతి యజ్ఞం ప్రారంభించారు. స్వస్తి పుణ్యా వచనము, రక్షాబంధనము, అంకురారోపణము,





యజ్ఞము, దేవతస్థాపిత పూజలు, కలిశారోహణ,స్వామి వారి విగ్రహాలకు పంచామృత అభిషేకాలు,అనతరం జలాధివాసము,ధాన్యాదివాసము, పుష్ప ఫలాదివాసా కార్యక్రమాలు నిర్వహించారు. యజ్ఞం లో అర్మూర్ డివిజన్ కోర్టు పిపి గుడ్ల రామకృష్ణ-హరిణి దంపతులు పాల్గొన్ని ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి గంగారెడ్డి, ఉపధ్యక్షుడు గోడిసెల భుమేష్,కోశాధికారి పుప్పాల నరేంధర్,రాపర్తి దేవేంధర్, అంకతి రాజన్న, గాందరి శ్రీకాంత్, నునే సంతోష్,నాయకులు దేశెట్టి రాజరెడ్డి, పెంట లింబద్రి, ఇజాపు రాజరెడ్డి, అరె రమేష్,మాలేపు శ్రీనివాస్, అరె నర్సరెడ్డి,అరె రమేష్,తరి రామనుజం, అరె గణేష్ మహిళలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ శనివారం ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, మరియు పెన్షనర్స్ వారి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 57 అంశాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ మంత్రుల కమిటీ, అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెల్లి సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మిరియాల నాగేందర్ రెడ్డి, కన్వీనర్ కందుకూరి రవిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మె విరమింపు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 03 :** పురపాలక సంఘం మెట్ పల్లి పారిశుధ్య కార్మికులు ఈ రోజు ఏ ఐ టి యు సి వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె చేయటంతో శ్రీయుత కమిషనర్ టీ మోహన్ సిబ్బంది తో మాట్లాడి సమ్మె విరమింప చేసిన వెంటనే సిబ్బంది విధులలో చెరి పారిశుధ్య పనులు చేయటం జరిగింది.

## జిల్లా ప్రిన్సిపల్ జడ్జిని కలిసిన మెట్‌పల్లి బార్ అసోసియేషన్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 03 :** మెట్ పల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గం శనివారం రోజున జగిత్యాల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సి. రత్న ప్రభావతి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ఆమెకు పుష్ప గుచ్చాము అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన మెట్ పల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. మెట్ పల్లి కోర్టుకి సంబందించిన ఎలాంటి పనులు అయినా త్వరితగతినా చేసిపెడతానని హామీ ఇచ్చారు. త్వరలోనే మెట్ పల్లి కోర్టుని విజిట్ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రామ్ దాస్ , కోశాధికారి పడిగెల శ్రీనివాస్, స్పోర్ట్స్ కార్యదర్శి బిగుల్ల శంకర్, కల్చరల్ కార్యదర్శి మేడిచెల్మల సుమలత, లేడి రిప్రెజెంటీటివ్ ఆకుల మానస, కార్యవర్గం సభ్యులు అలాల సత్య నారాయణ, కట్టా నర్సాగౌడ్, మన్నె గంగాధర్, గురిజెల గోపి, గజబీంకర్ వెంకటేష్, బర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలి

**-మండల పరిషత్ అకస్మిక తనిఖీ చేసిన జడ్పిసిఇఓ గౌతమ్ రెడ్డి**



**చురకలు విలేకరి ఈఇబ్రహింపట్నం మే (03) :** సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జగిత్యాల జిల్లా జడ్పీ సీఈవో గౌతంరెడ్డి అన్నారు శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించి హాజరు విధానాన్ని పలు సిబ్బందిని ప్రశ్నించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి సానిటేషన్ వేసవిలో తీసుకోవలసిన తాగునీటి చర్యలు మరుగుదొడ్ల ,ఇంకుడు గుంతల నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండల కేంద్రంలోని పాడైన పాఠశాల అదనపు తరగతి గదులను పరిశీలించి నివేదిక పంపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో సాంబారి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముసిపట్ల లక్ష్మి నారాయణ జన్మదిన వేడుకలు


**చురకలు విలేకరి, జగిత్యాల, మే 3 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయ కులు కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా , బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లె విద్యార్థుల్లో స్వజనాత్మకత పెంచేందుకే

# యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌లు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 03 :** వేసవి లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి వారిలోని నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రతిష్టాత్మక యంగ్ఇండియా సమ్మర్ క్యాంప్ ప్రోగ్రాంలను నిర్వహించడం హర్ష నీయమని పలువురు పేర్కొన్నారు. ప్రతి మండలంలో నాలుగు చోట్ల ఈ ప్రోగ్రాం నిర్వహించేందుకు నిర్ణయించారు.దీనిలోభాగంగా శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో నిచెగ్యాం పాఠశాలలో మండల విద్యాధి కారిప్రభాకర్,పాషిగామ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్, వెల్గటూర్ లో సి ఆర్పీ వైద్య వెంకటేష్ లు ఈ యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాషిగామ ఎచ్ఎం సంపత్ మాట్లాడుతూ వేసవిలో నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ లో క్రీడా శిబిరాలతో పాటు, డ్రాయింగ్,డాన్సింగ్,వెనుకబడిన విద్యార్థులకు చదవడం రాయ డం,అర్థమెటిక్ గణిత (పరిక్రియ లు ) లాంటి వాటిలో నైపుణ్యాల ను మెరుగుపరుచుకునేందుకు స్వచ్ఛంద సేవకులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు వారి యొక్క భవిష్యత్ తరగతులకు ముందస్తుగా సంసిద్ధులుకావాల ని కోరారు.



# వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి)మే 3.** పెద్దపల్లి జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు .శనివారం జిల్లాలోని మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) మరియు ల్యాబ్ టెక్నిషియన్ లకు సమీక్ష సమావేశంను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా కీటకజనిత వ్యాదుల నియంత్రణ మరియు సీజనల్ వ్యాదుల నివారణకు తీసుకొవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ మాసంలో ముందు జాగ్రత్త చర్యగా అన్ని గ్రామాలలో గల పబ్లిక్ వాటర్ ట్యాంక్ లను పరిశుభ్రం చేయించాలి అని అన్నారు. ప్రతి రోజు సరఫరా అయ్యే త్రాగు నీటిని క్లోరినేషన్ పరీక్ష నిర్వహించి రికార్డులలో నమోదు చేయాలి అని అన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్స్ నుండి నీటి నమూనాలను పరీక్ష చేయించుటకు ల్యాబ్ కు పంపియాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండుటకు అవకాశం గల గుంతలను గుర్తించి వాటిని పూడ్చి వేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెూటళ్ళల్లో పని చేయుచున్న వంట వారు మరియు ఫుడ్ సప్లయర్స్ కు వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలి అని అన్నారు మరియు వారికి హైపటైటిస్ -బి, టైఫాయిడ్ లాంటి రక్త పరీక్షలు చేయుటకు నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపాలని అన్నారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని సీజనల్ వ్యాదులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ల్యాబ్ టెక్నిషియన్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శాంపిల్ కలెక్షన్స్ ను పెంచాలి మరియు శాంపిల్ రిజెక్టెడ్ శాతంను తగ్గించాలి అని అన్నారు.ఈ కార్యక్రమములో డాక్టర్ బి. శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ బి. రాజమౌళి, ప్రోగ్రాం అధికారి పాల్గోన్నారు.

# నీలగిరి పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మే 03 :** మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామం లో జరుగుతున్న నీలగిరి పెద్దమ్మ తల్లి జాతర మహెూత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని,అనంతరం కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.వారితో పాటు రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి కుటుంబ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ అందె మారుతీ, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,వెంకట గిరి,కల్లెడ గంగాధర్యండి జఫర్,బైండ్ల శ్రీకాంత్,గోపిడి నరేష్,వెంకటేష్,మిట్టపెల్లి మహేష్,దామ రాజేష్,శంకర్, వినోద్, నందయ్యా, అశోక్, రమేష్, గణేష్,రాజేందర్ నరేష్,కోరే రాజ్ కుమార్,సమీర్ సర్కార్ ముదిరాజ్ సంఘ కమిటీ సభ్యులు,గ్రామ వీడీసీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమిపూజ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శనివారం నడిమి వాడకట్టు మున్నూరు కాపు సంఘం ప్రాంతంలో నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు కు భిఆర్ ఎస్ నాయకులు సున్నం సత్యం, మాజీ ఉపసర్పంచ్ అసతి పెద్ధ రాజం లు భుమిపుజ చేసీ పనులు ప్రారంభీంచారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ మంజూరు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూపాయలు 4 లక్షలతో పనులు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో మాలేపు రమేష్,సున్నం రమేష్ ,మాలేపు శంకర్,భోనగిరి రాజరెడ్డి, మాలేపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మే 03 :** మెట్ పల్లి ప్రజలకు తెలియజేయునది ఏమనగా మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులు ఎవరైనా తమ వాహనాలకి ముందు వెనుక సరియైన నంబర్ ప్లేట్ లను సోమవారం లోపు వేసుకోకుండా వాహనాలను నడిపినట్లు అయితే అట్టి వాహనాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అంతేకాకుండా హెల్మెట్ లేకుండా మరియు ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులపైన చర్యలు తీసుకోనే అవకాశం ఉన్నందున మైనర్ల తల్లిదండ్రులు గమనించగలరు.రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రజలందరూ పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ వారికి సహకరించగలరు అని విజ్ఞప్తి .సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,మెట్ పల్లి.

# పారిశుద్ధ కార్మికులకు ఎమ్మెల్యే బట్టలు పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, (పెద్దపల్లి) మే 3 :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, ఈ.ఎస్.ఐ కార్డుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మేడే రోజు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమం, అనివార్య కారణాలవల్ల ఈ రోజు అందించి నట్లు తెలిపారు.మేడే అంటే కార్మికులు హక్కుల కోసం పోరాడి సాధించుకున్న రోజని అన్నారు. పారిశుధ్య కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని, వారి పని విధానాన్ని మెరుగుపరుచుకొని, విధులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లను, చెత్తను కొందరు పట్టణ ప్రజలు డ్రైనేజీలో, వ్యాపారులు రోడ్లపై వేస్తున్నారని దీనివల్ల పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బంది అవుతుందని, వారు చేసే పని మనం కూడా చేస్తే వారి కష్టం విలువ తెలుస్తుందని పేర్కొన్నారు.మన పరిసర ప్రాంతాలను మనమే పరిశుభ్ర పరుచుకుంటూ చెత్తను డబ్బాలలో వేసి, మీ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు.పెద్దపల్లి పట్టణంలో 25 కోట్ల 60 లక్షల రూపాయల అమృత్- 2 నిధులతో రెండు వాటర్ ట్యాంకులతో పాటు, పైప్ లైన్ల నిర్మాణం ద్వారా చివరి ప్రాంత ప్రజలకు ఈ నల్లా కనెక్షన్లు ఇచ్చే పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా వాటర్ మేనేజ్మెంట్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అర్హుల జాబితాలో పేరు ఉండి, ఇంటి స్థలం ఉన్న పారిశుద్ధ్య కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకున్న లైన్స్ క్లబ్ గవర్నర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 3 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామి వారిని లైన్స్ క్లబ్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు.ఆయనకు ఆదివారహస్వామి క్షేత్ర ఆచార్యులు రామానుజ చే అర్చన చేయించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రాంగణంలో ఆయనకు శాలువాతో కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో బొజ్జ నరసింహ చారి తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

**-టిడిపి పార్లమెంట్ పెద్దపల్లి ఉపాధ్యక్షులు అందె భాస్కర చారి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 3 :** తెలుగుదేశం పార్టీతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందింది అని పెద్దపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరచారి అన్నారు.తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా శనివారం మహదేవపూర్ మండలం కేంద్రంలో ఆ పార్టీ మంథని బాధ్యులు అందె భాస్కరాచారి గుర్తింపు కార్డులను అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వం పొందిన వారు ప్రమాదవశాత్తు మరణిస్తే టీడీపీ కార్యకర్తల సహాయ నిధి ద్వారా 5 లక్షల ప్రమాదభీమా ఇస్తుందన్నారు. అంతేకాకుండా వారి కుటుంబంలో 10సంవత్సరాల లోపు పిల్లలు ఉంటే వారిని డిగ్రీ వరకు యన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా చదివిస్తామన్నారు.అదే విదంగా పెళ్ళీడు ఆడపిల్లలు ఉంటే వారి వివాహానికి పట్టు వస్త్రాలు,25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయని ఈనెల 5లోగ మండల,గ్రామ కమిటీల ఎన్నిక ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. అనంతరం అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఇంచార్జీల నియామకం ఉంటుందని అదేవిదంగా పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ నియామకం ఉంటుందని ఆయన చెప్పారు.తెలుగుదేశం పార్టీ అన్న నందమూరి తారక రామారావు గారి జన్మదినం సందర్భంగా నిర్వహించే పార్టీ మహానాడు (ప్లీనరి)లోపు కమిటీలన్ని పూర్తవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మంథని బాధ్యులు అందె భాస్కరాచారి,ఐటీడీపి రాష్ట్ర నాయకులు వడ్లకొండ రాజశేఖర్, సీనియర్ నాయకులు డాక్టర్ మోరె సతీష్,నాగుల దర్మయ్య,కారెం రాజర్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా దారుణ హత్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 3 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మోటంఏతూర్పటి సమ్మక్క శు క్రవారం అర్ధ రాత్రి హత్య గూరైంది. రామగిరి ఎస్సై చంద్రకుమార్ పూర్తి సమాచారం మేరకు తూర్పు టి సమ్మక్క వివరాల ఇలా ఉన్నాయి. ఐబి తాండురు ఉండె సమ్మక్క (మృతురాలు,) కల్వచర్లలో బందువుల వద్దు కు రావటం జరిగింది .హత్య చేసిన పత్తి కనకరాజు బిక్షపతి బావ వద్దకు రావటం జరిగింది. మద్యా ం మత్తు లో సమ్మక్కతో మాట మాట పెరిగి తల పైన బండ వేసి హత్య చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇనుప సామాను, చిత్తు పేపర్ల వ్యాపారం చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అంబేద్కర్ జయంతిలో

# పాల్గొన్న ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 3 :**




డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతిలో పాల్గొన్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు హైదరాబాద్ లోని బేగంపేట అంతర్జాతీయ విమాన శ్రమంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ ఆహ్వానం మేరకు తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఐఆర్ఎస్, ప్రత్యేక ఆహ్వానితులుగా స్వర బ్రహ్మ ఇంటర్నేషనల్ మిమిక్రీ ఆర్టిస్ట్, సినీ ఆర్టిస్ట్ జె.రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు కట్కూరి మల్లేష్, ఆరెల్లి మల్లేష్, కాదాసి స్వామిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ,ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ శాలువా కప్పి సన్మానించారు.

# క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 3 :** క్రీడా రంగానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ కాలేజ్ గ్రౌండ్ లో శనివారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఖో ఖో క్రీడా శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రీడా రంగానికి ప్రభుత్వం బడ్జెట్లో మంచి కేటాయింపులు జరిపిందని తెలిపారు. స్వతహాగా ఫుట్బాల్ క్రీడాకారుడు అయిన రేవంత్ రెడ్డి సీఎం కి క్రీడలు అంటే ఎంతో మక్కువ అని చెప్పారు. నిరంతరం వ్యాయాయం, కోచింగ్ తీసుకోవడం ద్వారా పిల్లలు, క్రీడాకారులు మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. క్రీడలకు పుట్టినిల్లుగా సుల్తానాబాద్ ఎంతో ఖ్యాతి గడించిందని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, సీనియర్ క్రీడాకారులు, నాయకులు గాజుల రాజమల్లు, ముస్త్యాల రవీందర్, చిలుక సతీష్, రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, కోచ్ గెల్లు మధుకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## -ఎం ఈ ఓ. టి విమల

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యాలభ్యస్తుందని ఎంఈఓ టి విమల అన్నారు. శనివారం కన్నాల పాఠశాలలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను పెద్ద ఎత్తున చేర్పించాలి ,ఆంగ్ల మాధ్యమంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో డిజిటల్ బోధన, వినూత్న రీతిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వాడ వాడన పది ఉత్తీర్ణులైన విద్యార్థులచే ర్యాలీలో, విద్యార్థులకు పలువురు ఘనంగా సన్మానం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతున్నదని ,మౌళిక వసతులు మెరుగుపడ్డాయని



మండల విద్యాధికారి తానం విమల అన్నారు. బడి ఈడు పిల్లలందరినీ పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి సంపూర్ణ మూర్తిమత్వానికి తల్లిదండ్రులు బాటలు వేసి తోడ్పడాలని ఆమె తెలిపారు. ఈ మేరకు కన్నాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం బోడగుట్టపల్లి కన్నాల, శాలపల్లి,భామ్లానాయక్ తండాలలో నిర్వహించిన "విద్యార్థి విజయీభవ ర్యాలీ"లో మండల విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో డిజిటల్ బోధన పాఠశాలల్లో జరుగుతున్నాయని, ఎన్.ఎం.ఎం.ఎస్ తోపాటు ఈ పాఠశాల విద్యార్థిని ఇస్రో వారి యువికాకు ఎంపిక కాబడినట్టు ఆమె పేర్కొన్నారు. ఇటీవలి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత మార్కులు పొందిన ముగ్గురు విద్యార్థినిలు పుప్పాల వైష్ణవి,భూక్య పావని, కె.రుచిత,హెచ్.ఎం, ఉపాధ్యాయులను అంతకు ముందు తాజా మాజీ సర్పంచ్ మల్క చంద్రకళ రామస్వామి,మాజీ ఎం.పి.టి.సిలు ఎం.ఎ. అతీక్, దేవి లక్ష్మీనర్సయ్య, కాంగ్రెస్ నాయకులు తొగరి తిరుపతిలు వేర్వేరుగా ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు జె.కమలాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎ.ఎ.పి.సి ఛైర్ పర్సన్ సుమలత, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, ఉపాధ్యాయులు జి.విఠల్,టి.శ్రీనివాస్,ఎ.రాజయ్య,ఇ.జ్యోతి,జి.శంకర్ నాయక్ సి.ఆర్.పి ఇ.సతీష్, ఇంపాక్ట్ ట్రైనర్ జావిద్ పాషా శ్రీహరి,శ్రీనివాస్ తలిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్

# తెలంగాణ గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 03 :** గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ & CEO దుర్గా ప్రసాద్ సర్ గారి ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాజెక్ట్ డెవలప్ మెంట్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, న్యూట్రిషన్ మోటివేషన్ స్పీకర్ శ్రీనివాస్ సూచనల మేరకు ఈ రోజు 03-05-2025శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పెట్ మండలంలోని రాజన్నపేట గ్రామం లో రాజన్నపేట తాజా మాజీ సర్పంచ్ ముక్క శంకర్ గారి ఆధ్వర్యం లో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ లో గ్రూపులుగా నిర్మాణం చేసుకున్న 10 మంది సభ్యులకి నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.మరియు







ఏతాజా మాజీ సర్పంచు ముక్క శంకర్ గారు తన స్వంత ఖర్చుల తో మహిళా సంగం భవనంలో కి కొత్త చేర్లు25 మరియు టేబుల్ స్వంత ఖర్చులతో కొనియ్యటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ప్రాజెక్ట్ డెరైక్టర్ జోగు పాల్ (నర్సయ్య) చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్,సిరిసిల్ల ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగటి సాగర్,మండల న్యూట్రిషన్ కో ఆర్డినేటర్ రమ, రాజన్న పెట్ గ్రామ విలేజ్ కో ఆర్డినేటర్ ముక్క మౌనిక,అరిగే నరసింహులు గ్రామ VO అధ్యాస్కులు మరియు voa లు గ్రామంలో అందరూ మహిళలు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 3 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాలను 5 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్ కోరారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు వేసవి శిక్షణ శిబిరాల తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరూ ఈ శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని కోరారు.15 రోజులపాటు జరిగే ఈ శిక్షణ శిబిరాల లో వివిధ రకాల గణిత, ఆంగ్లము ,చిత్రలేఖన, క్రీడలు, కుట్లు అల్లికలు పాలిగ్రఫీ లాంటి వివిధ అంశాల్లో శిక్షణను ఇవ్వనున్నామని, ప్రతి




విద్యార్థికి పెన్ను, నోట్ బుక్స్ తో పాటు స్నాక్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నామ న్నారు. జడ్పిహెచ్ఎస్ వెల్లుల్ల కేంద్రంలో ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఉదయం7.00 గంటల నుండి 8.00 గంటల వరకు బాలికలకు క్రికెట్, బాలురకు ఖోఖో క్రీడల్లో శిక్షణ ఇస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని జడ్పిహెచ్ఎస్ వెల్లుల్ల, జడ్పిహెచ్ఎస్ బాలుర మెట్ పల్లి రెండు కేంద్రాల్లో వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ్లెపు నారాయణ, ఇంద్రాల రామేశ్వర్, తులసి ఆగమయ్య ,గూడూరు సురేష్ బత్తుల శివప్రసాద్, నాగెల్లి మల్లేశం ,రమాకాంత్ ,జ్ఞానేశ్వర్, మద్దిరాల గణేష్, సీఆర్పీలు, వేణుగోపాల్ ఎంఆర్సి సిబ్బంది అనిల్ ,సంతోష్ పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత అధికారులది

### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత అధికారులదని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ, అర్హుల ఎంపికపై పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ అధికారులు అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రత్యేక్షంగా లబ్దిదారుల గృహ నిర్మాణ పరిశీలన చేయాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిపివో మదన్ మోహన్, కమిషనర్లు స్పందన, మనోహర్, ఎంపిడివోలు, డి ఈ హౌసింగ్ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె కేసులు ఎత్తివేయించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 3 :** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులు 2019 లో నిర్వహించిన సమ్మె కాలం నాటి అక్రమ కేసులను ఈ ప్రభుత్వం ద్వారా ఎత్తివేయించాలని ఉద్యమకారులు మహంకాళి రాజన్న, చుక్క గంగారెడ్డి లు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు శనివారం విజ్ఞప్తి చేశారు. జగిత్యాల పట్టణ పోలీసులు అక్రమంగా ఎలాంటి నేరాలు చేయకపోయినా ఆర్టీసీ కార్మికులపై, ఉద్యమకారులపై తప్పుడు కేసులు నమోదు చేశారని వారు ఎమ్మెల్యే కు వివరించారు. అప్పటి పోలీస్ అధికారులు పెట్టిన మూడు అక్రమ కేసుల ద్వారా మొత్తం 43 మంది గత ఐదు ఏండ్లుగా జగిత్యాల కోర్టుకు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో జారీ చేయించి ఇట్టి అక్రమ కేసులను ఎత్తి వేయించాలని వారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 3 :** కోరుట్ల విలీన గ్రామం ఏకిన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒక్క వేదికను ఏర్పాటు చేసుకొని అక్కడికి రాగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాత స్నేహితులు అందరూ ఒక్క సారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

# ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, కోరుట్ల రూరల్, మే 3:** వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. శనివారం కోరుట్ల మండలంలోని యాకిన్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ



చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంట ల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని, సెంటర్లలో అవకతవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని సెంటర్ల నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, డిఆర్డిఓ రఘువరన్, డిసిఓ మనోజ్ కుమార్, కోరుట్ల ఇన్చార్జ్ తహసిల్దార్ ఫరూఖ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తులపై యాజమాన్యం ఫోకస్

**-మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం**

**-"నైనీ కోల్ బ్లాక్ "కు నెల రోజుల్లో ఉద్యోగులను పంపించే ప్రయత్నం!!**

**-సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ నాయక్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సింగరేణి భవన్) మే 3 :** 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంపై సింగరేణి బొగ్గు పరిశ్రమ ప్రత్యేక దృష్టిని సారించింది. ఈ సంవత్సరం సింగరేణి సంస్థ 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడంతోపాటు ప్రతి రోజు 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం ఆదేశించారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎలాగైనా టార్గెట్ ను చేదించాలన్న ప్రధాన సంకల్పంతో సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ తనదైన శైలిలో ఆర్థిక సంవత్సరం మొదటి నుండే పర్యవేక్షణ పై ఫోకస్ చేశారు. శనివారం రోజున సింగరేణి వ్యాప్తంగా ఉన్న కోల్ బెల్ట్ ఏరియా జనరల్ మేనేజర్లతో సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ సింగరేణి భవన్ లో సమీక్ష నిర్వహించారు. గంటల పాటు బొగ్గు ఉత్పత్తి పెంపుపై సుదీర్ఘ చర్చ చేపట్టారు. బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు బొగ్గు రవాణా పెంపుపై కూడా ఆయన సింగరేణి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వ హించి దిశ నిర్దేశం చేశారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని చైర్మన్ బలరాం నాయక్ ఉన్నత అధికారులకు, జనరల్ మేనేజర్లకు సూచించారు. ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన నేపథ్యంలో వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని, ఒక భూగర్భ గని ని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని సింగరేణి చైర్మన్ అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా, నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తుల వెలికితపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని చైర్మన్ సింగరేణి వ్యాప్తంగా ఉన్న జనరల్ మేనేజర్లకు సూచనలు చేశారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, దీని మూలంగా వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాంటప్పుడు బొగ్గు ఉత్పత్తుల వెలికితీతకు సంబంధించి నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా సింగరేణి పరిశ్రమలు పూర్తిగా పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే సింగరేణి సంస్థలో పనిచేసే ప్రతి కార్మికుడు, ఉద్యోగి పని గంటలను పూర్తిస్థాయిలో పాటించాల్సిన అవసరం ఉంది అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ బలరాం నాయక్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ, పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎం లు, సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరిని కలిసిన చెగ్యాం అంబేద్కర్ యువజన సంఘం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 03 :** జగిత్యాల వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామానికి చెందిన నూతన అంబేద్కర్ యువజన సంఘ కార్యవర్గం శనివారం ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ భవన నిర్మాణం కు స్థలం ,విగ్రహం ఏర్పాటు చేయా



లని విప్ అడ్లూరి కి వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన విప్ అడ్లూరిసంబం ధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కారం కోసం ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ అధ్యక్షులు రామగిరి నందయ్య, గౌరవ అధ్యక్షులు, కుమ్మరి ఎల్లయ్య,అధ్యక్షులు చొప్పదండి ప్రశాంత్, ఉపాధ్యక్షులు చొప్పదండి తిరుపతి, చొప్పదండి రాజేశం, మాంకాళి రమేష్, కొంకటి భూమేష్, పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి తక్షణమే స్పందిం చిన ఎమ్మెల్యే అడ్లూరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ కార్యవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి,మెట్ పల్లి , మే 03 :** స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గముకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే ప్రపంచ ప్రతికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా వెలుగు దినపత్రిక సీనియర్ విలేకరి అల్లె రాము, చంద్ర న్యూస్ దినపత్రిక విలేకరి సాంబార్ మహేష్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు రాస భూమయ్య,ప్రధాన కార్యదర్శి రుద్ర నాగరాజ్,సహాయ కార్యదర్శి వోటారికారి శ్రీనివాస్, సంస్థ సభ్యులు ఆర్మూర్ శ్యాంసుందర్,రాస గౌతమ్,రాసబత్తుల రాజశేఖర్,ప్రత్యేక ఆహ్వానితులు చెన్న విశ్వనాథం,పేటభాస్కర్, భూ పెల్లి నగేష్,ముల్క ప్రసాద్, పట్టణ ప్రముఖులు, న్యాయవాదులు,పాల్గొన్నారు.

## స్పెషల్ సబ్ జైలు సందర్శన



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 3 :** సీనియర్ సివిల్ జడ్జి, జగిత్యాల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కె. వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ శనివారం స్పెషల్ సబ్ జైలు జగిత్యాలలో సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందుతున్న సౌకర్యాల పై ఆరాతీశారు. వారికి కలిగే అసౌకర్యల గురించి అడిగి తెలుసుకోణగా వారు ఏలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వారికి ఉచిత న్యాయం గురించి వివరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా స్తోమత లేని ముద్దయిలకు ప్రభుత్వం తరుపున ఉచిత న్యాయసహాయం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. చంద్ర మోహన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. సతీష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ విజయ్ కృష్ణ, అనురాధ, జైలర్ మొగిలేష్, జైలు సిబ్బంది, డిఎల్ఎస్ఏ సిబ్బంది వెంకన్న పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రానికి ఫ్రిడ్జ్ అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 3 :** మెట్ పల్లి మండల వెల్లుల్ల గ్రామంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రానికి అమెరికా గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ అధ్యక్షులు బత్తిని నవీన్ ఫ్రిడ్జ్ ను అందజేశారు.దీనికి చైర్మన్ నవీన్ ఉజ్జని, ఉపాధ్యక్షులు రమణ గంద్ర, కార్యదర్శి కీర్తిధర్ లు మరియు గేట్స్ సహకారం అందజేయగా వారిని గ్రామస్తులు పలుగురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నారాయణ, వైద్యురాలు గజాల ఫిర్దోజ్, ప్రభావతి, హెల్త్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, బత్తిని శంకర్, మోతే గణేష్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 3 :** మెట్ పల్లి మండలంలోని వెంపేట్ గ్రామంలో ఇటీవలే వెలువడిన ఇంటర్,పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అక్షయ 466 ఎంపీసీ, గజేంగి వైశాలి 468, పురాణం మణిచంద్ 537, మారంపల్లి శివశంకర్ 532,పందిరి నితిన్ 520, గడ్డం అభినవ్ 528 మంచి మార్కులు సాధించిన విద్యార్థులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి తో పాటు గ్రామస్తులు పలుగురు శాలువాతో సత్కరించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని మాట్లాడారు.ఈ కార్యక్రమములో కార్యదర్శి అశోక్,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నాయకులు సురేందర్ రెడ్డి,ధనరేకుల రమేష్, తుమ్మల లింగారెడ్డి, గాజెంగి రమేష్,శంకర్,రామ్ ప్రసాద్,ఆశ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 3 :** ధర్మపురి పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని వేజ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ సముదాయాన్ని, అమృత్ స్కిం కింద నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ ను శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ధారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ధర్మపురి ఆధ్వర్యంలో ధర్మపురి బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని వేజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ సముదాయాన్ని అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, గత ప్రభుత్వంలో ఉన్న పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన మార్కెట్ నిర్మాణం సరిగా లేక దాన్ని ఎవరు వాడటం లేదని, గొప్పలు చెప్పుకునే గత ప్రభుత్వ పాలకులు 5 కోట్లతో నిర్మాణం చేపట్టాం అని 3 కోట్లతో షెడ్ నిర్మాణం చేపట్టామని,2 కోట్లతో గద్దెలు నిర్మించామని చెప్పిన పాలకులు వాటిని ఎంత మంది వినియోగించుకుంటు న్నారో ఒక్కసారి తెలుసుకోవాలని, దీని పైన మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడటం జరిగిందని అధికారులతో చర్చించి ప్రజల అభిప్రా యానికి అనుగుణంగా వారి సౌకర్యార్థం గద్దెలు కూల్చాలని చెప్పడం జరిగిందని, ఈ ప్రాంత ప్రజలకు త్రాగునీరు అందించే విషయంలో కూడా గత పాలకులు పూర్తిగా విఫలం కావడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం త్రాగు నీరు అవసరం గురించే సుమారు 2 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని,గత ప్రభుత్వం లో పాలకులు త్రాగు నీటి సరఫరా గురించి శాశ్వత పరిష్కారం చూపలేదని,తలపున గోదావరి ఉన్న ఇక్కడి ప్రాంత ప్రజలు త్రాగునీటి కొరకు డబ్బా నీటిపై ఆధారపడాల్సి వస్తుందని, అమృత్ స్కిం కింద నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ ను వీలైంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.డబ్బా పైన ఆధారపడకుండా ఆల్టర్నేటివ్ గా బోలి చెరువు నుండి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,ధర్మపురి ప్రాంతానికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లాకోర్టును ఆయన న్యాయవాదులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు జిల్లాకోర్టుకు అవసరమైన సదుపాయాలు, నూతన కోర్టు, కోర్టు హాల్, నూతన పోస్టుల మంజూరు. న్యాయవాదుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని, న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అందె మారుతి, ఉపాధ్యక్షులు మహేందర్, న్యాయవాదులు జనార్ధన్ రెడ్డి,బండ భాస్కర్రెడ్డి, కొలుగూరి దామోదర్రావు, నరేందర్, మదన్మోహన్, ఎర్ర నర్సయ్య, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించం :**
**-ఏసీపీ మడత రమేశ్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని)మే 3 :** గోదావరిఖని పట్టణంలో శుక్రవారం చీమల తిరుపతి అనే యువకుడు పై జరిగిన కత్తుల దాడి కేసులో పోలీసులు రాజశేఖర్, రాకేష్ అనే ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అరెస్టు వివరాలు వెల్లడించారు. గోదావరిఖని శివారు ప్రాంతంలోని సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద ఉన్నారన్న నమ్మదగ్గ సమాచారం వరకు ఏసిపి మడత రమేష్, సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం చీమల తిరుపతిపై కత్తులతో దాడి చేసిన హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకు న్నారు.గోదావరిఖని ఏసిపి మరత రమేష్ మాట్లాడుతూ.... 2021లో ప్రశాంత్ నగర్ కు చెందిన బండారి మొగిలి హత్య కేసులో తిరుపతి తో పాటు రాజశేఖర్, రాకేష్ ముగ్గురు నిందితులేనని పేర్కొన్నారు. అప్పటి హత్య కేసు ట్రయల్ కు వస్తుందని ఈ కేసు విషయంలో రాజీ పడదామని రాజశేఖర్, రాకేష్, తిరుపతిని అడుగగా సదరు కేసు కొట్టుడు పోతుందని, రాజీ అవసరం లేదని... కాంప్రమైజ్ కు ఒప్పుకోకపోవడంతో ముగ్గురు మధ్య విభేదాలు చెలరేగినట్లు తెలిపారు.గత మూడు రోజుల నుండి మాట్లాడదాము అని పిలిచిన తిరుపతి స్పందించక పోవడం, కేసులో శిక్ష పడితే మా జీవితం నాశనం అవుతుందని, కుటుంబం ఇబ్బందులు పడతాయి అని తెలిపిన తిరుపతి రాజీకి ఒప్పుకోక పోవడంతో తిరుపతి ని హత్య చేస్తే గతం లోని హత్య కేసు నుండి తప్పించు కోవచ్చు అనే ఆలోచనతో శుక్రవారం తిరుపతిపై అత్యాయత్నానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన రాగుల రాజశేఖర్, బోనగిరి రాకేష్లను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజా జీవనానికి ,ప్రశాంతమైన వాతావరణం కు భంగం కలిగే విధంగా గొడవలు చేయడం, దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని సహించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హెచ్చరించారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 3 :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణ రావుకు కు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ప్రాథమ్యాలకు అనుగుణంగా పనిచేసేలా రాష్ట్ర యంత్రాంగాన్ని ముందుకు నడిపించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులందరికీ చేర్చేలా ముందుకెళ్లాలని సీఎస్‌కు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

## ఎమ్మెల్సీ కవితకు

# కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 3 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయ అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు నిధుల మంజూరు పత్రాన్ని నవదుర్గ సేవా సమితి సభ్యులకు శనివారం మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అందజేశారు. జగిత్యాల జిల్లా అభివృద్ధికి ఎల్లపుడు పాటు పడుతానని కవిత తెలిపారు. అమ్మవారి దయ అందరిపై ఉండాలని కోరుకుంటూ నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ లకు నవదుర్గ సేవా సమితి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్, అంగారి నాగరాజు, బుస ఉమాపతి, అనుమల్ల వాసు, అంగారి విజయ్ కుమార్, సిరపురపు జితేందర్, గుండేటి వెంకట రమణ, అనుముల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 03 :** కేంద్ర ప్రభుత్వం జన, కుల గణన బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టి ఆమోదం తెలిపినందుకు బీజేపీ రాష్ట్ర, జిల్లా శాఖల ఆదేశాలమేరకు వెల్గటూర్ బీజేపీ మండలశాఖ అధ్యక్షులు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలకేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద శనివారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కులగణన చేయడంతో రాజకీయంగా, ఉద్యోగపరంగా విద్యాపరంగా,వెనుక బడిన కులాలకు న్యాయం జరుగుతుం దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల నాయకులు సంగ వెంకటగిరి, దేశముఖ్, మునిమడుగుల భూమయ్య, సాగర్,రాజేందర్, సత్యనారా యణ,ఈశ్వర్,మొగిలి, తిరుపతి వెంకటేష్,జితేందర్, తిరుపతి రాజేందర్,సాయి,అశోక్ సుభాష్ సతీష్, మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.